
వేదాంగాలు
వ్యాకరణం
విభక్తి భోదిని



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 5010010088855


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

విభక్తిబోధిని.

ఇది.

మిక్కిలిఘనతవహించినదొరతనమువారిచేఁ
జెన్నపురంబునస్థాపింపఁబడియున్న
యూనివర్సిటియనుశాస్త్రపాఠశాలయందు
ఆంధ్రభాషాప్రధానోపాధ్యాయులగు
పరవస్తు - చిన్నయసూరిగారిచేఁ
దెలుఁగుభాషం జదువ దొరకొను బాలురకు
నత్యంతోపయుక్తంబుగవిరచింపంబడి.

వంగీపురం ॥ రామకృష్ణమాచార్యులవారి
సరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

చెన్నపురి.
తండియార్ పేట - తలుపులెక్క - ౨౬౪
౧౮౬౯ సం ॥ ఫిబ్రవరి ౨౦:

ఈగ్రంథమందు
విభక్త్యాదులకు నేర్పఱిచిన సంకేతాక్షరములు.

సంజ్ఞలు.	వానిసంకేతాక్షరములు.
ప్రథమావిభక్తి.	ప్ర.
ద్వితీయావిభక్తి.	ద్వి.
తృతీయావిభక్తి.	తృ.
చతుర్థీవిభక్తి.	చ.
పంచమీవిభక్తి.	పం.
షష్ఠీవిభక్తి.	ష.
సప్తమీవిభక్తి.	స.
సంబోధనప్రథమావిభక్తి.	సం.
ప్రథమపురుషము.	ప్ర.
మధ్యమపురుషము.	మ.
ఉత్తమపురుషము.	ఉ.
అవ్యయము.	అ.
ఏకవచనము.	ఏ.
బహువచనము.	బ.

నామములమీఁదవచ్చువిభక్తులు.

డు, ము, వు. లు.	ప్రథమావిభక్తి.
ని. ను. ల. కూర్చి.	ద్వితీయావిభక్తి.
చేత. చే. తోడ. తో.	తృతీయావిభక్తి.
కొఱకు. కయి.	చతుర్థీవిభక్తి.
వలన. కంటె. పట్టి.	పంచమీవిభక్తి.
కి. కు. యొక్క. లోపల.	షష్ఠీవిభక్తి.
అందు. ఇందు. న.	సప్తమీవిభక్తి.
ఓ. ఓయి. ఓరి. ఓసి. సంబో[illegible]	

శ్రీరస్తు.

విభక్తిబోధిని.

మహదర్థకము.— రామశబ్దము.

ఏ.	బ.	
రాముఁడు	రాములు... ...	ప్ర
రామునిన్	... రాములన్ ...	ద్వి
రామున్		
రామునిచేతన్ ...	... రాములచేతన్	తృ
రాముచేతన్ ...		
రామునిచేన్	... రాములచేన్	
రాముచేన్		
రామునితోడన్	... రాములతోడన్	
రాముతోడన్		
రామునితోన్	... రాములతోన్	
రాముతోన్		
రామునికొఱకున్ ...	... రాములకొఱకున్	చ
రాముకొఱకున్ ...		
రామునికయి ...	... రాములకయి	
రాముకయి		

మహదర్థకము — రామశబ్దము.

ఏ ... బ

రామునివలనన్ ... } ... రాములవలనన్ } పం
రామువలనన్ ...
రామునికంటెన్ ... } ... రాములకంటెన్
రాముకంటెన్ ...

రామునకున్ ... } ... { రాములకున్ ... } ష
రామునికిన్ ... { రాములయొక్క
రామునియొక్క ... { రాములలోపలన్
రాముయొక్క ...

రామునియందున్ ... } ... { రాములయందున్ } స
రామునందున్ ... { రాములందున్

ఓ రాముఁడ ... } ... { ఓ రాములార ... } సం
ఓ రాముఁడా ... { ఓ రాములారా
ఓ రామ ... ... { ఓ రాములు ...
ఓ రామా ... ...

కృష్ణుఁడు, గోవిందుఁడు, దామోదరుఁడు, శివుఁడు,
ఇత్యాదులిత్తెఱంగుననూహ్యంబులు.

దేశ్యంబులగుబల్లిదాదిశబ్దంబుల సంబోధనంబున
డుఁవర్ణంబునిత్యంబుగానగు శేషంబెల్లరామశబ్దంబువలె.

ప్ర { ఓబల్లిదుఁడ ... } ... { ఓబల్లిదులార ....
{ ఓబల్లిదులారా ...

ఇత్తెఱంగునంపమ్ముఁడు, బెట్టిమఁడు, మొక్కలుఁడు
లోనగునవియూహ్యంబులు.

మగఁడు మొదలగుశబ్దంబుల నివర్ణకన్యాగమంబులు
నిత్యంబులు.

మహదర్థకము—బాలశబ్దము.

ప	బ	
బాలుఁడు	బాలురు ...	ప్ర
బాలుని / బాలుఁ	బాలురన్ ...	ద్వి
బాలునిచేతన్ / బాలుచేతన్	బాలురచేతన్ ...	తృ

శేషంబూహ్యంబు,
ఇట్లు భూపాలుఁడు, నెయ్యుఁడు, మార్తుఁడు,
అల్లుఁడు, బలియుఁడు, ఇత్యాదులు.
సంబోధనంబునబల్లిదాదిశబ్దంబులుంబోలె నిందుదేశ్యం
బులకునెఱుంగునది.

హరి	హరులు ...	ప్ర
హరినిన్ / హరిన్	హరులన్ ...	ద్వి
హరిచేతన్ ...	హరులచేతన్ ...	తృ
హరిచేన్ ...	హరులచేతన్ ...	
హరితోడన్ ...	హరులతోడన్ ...	
హరితోన్ ...	హరులతోన్ ...	

ఏ	బ	
హరికొఱకున్ ...	హరులకొఱకున్ ...	చ
హరికయి ...	హరులకయి ...	
హరివలనన్ ...	హరులవలనన్ ...	పం
హరికంటెన్ ...	హరులకంటెన్ ...	
హరికిన్	హరులకున్ ...	ష
హరియొక్క ...	హరులయొక్క ...	
... ...	హరులలోపలన్	
హరియందున్ -	హరులయందున్	స
	హరులందున్	
ఓహరి -	ఓహరులార... ...	సం
ఓహరీ ...	ఓహరులారా	
	ఓహరులు	

ఇట్లే యగునవెల్ల యికారాంతంబులూహ్యంబులు.

శంభువు	శంభువులు	ప్ర
శంభుఁడు	శంభులు	
శంభువున్	శంభువులన్ ...	ద్వి
శంభునిన్	శంభులన్	
శంభున్		

ఏకవచనము	బహువచనము	విభక్తి
శంభువుచేతన్ శంభునిచేతన్ శంభుచేతన్	శంభువులచేతన్ శంభులచేతన్	తృ
శంభువుచేన్ శంభునిచేన్ శంభుచేన్	శంభువులచేన్ శంభులచేన్	తృ
శంభువుతోడన్ శంభునితోడన్ శంభుతోడన్	శంభువులతోడన్ శంభులతోడన్	తృ
శంభువుతోన్ శంభునితోన్ శంభుతోన్	శంభువులతోన్ శంభులతోన్	తృ
శంభువుకొఱకున్ శంభునికొఱకున్ శంభుకొఱకున్	శంభువులకొఱకున్ శంభులకొఱకున్	చ
శంభువుకయి శంభునికయి శంభుకయి	శంభువులకయి శంభులకయి	చ
శంభువువలనన్ శంభునివలనన్ శంభువలనన్	శంభువులవలనన్ శంభులవలనన్	పం
శంభువుకంటెన్ శంభునికంటెన్ శంభుకంటెన్	శంభువులకంటెన్ శంభులకంటెన్	పం

మహదర్థకము — శంభుశబ్దము.

ఏ	బ	
శంభువునకున్ / శంభునకున్ / శంభునికిన్	శంభువులకున్ / శంభులకున్	ష
శంభువుయొక్క / శంభునియొక్క / శంభుయొక్క	శంభువులయొక్క / శంభులయొక్క	ష
,, ,, ,,	శంభువులలోపలన్	ష
,, ,, ,,	శంభులలోపలన్	ష
శంభువునందున్	శంభువులయందున్	స
శంభువందున్	శంభువులందున్	స
శంభునియందున్	శంభులయందున్	స
శంభునందున్	శంభులందున్	స
ఓ శంభువ / ఓ శంభువా / ఓ శంభుడ / ఓ శంభుడా / ఓ శంభూ	ఓ శంభువులార / ఓ శంభువులారా / ఓ శంభులార / ఓ శంభులారా / ఓ శంభువులు / ఓ శంభులు	సం

సంస్కృతసమంబులు మహదర్థకంబులునగు నెల్ల యుకారాంతంబులు మన్వాదిభిన్నంబు లిత్తెఱంగున నయూహ్యంబులు.

మనువు ... ... మనువులు ... ...

మనువున్ ... ... మనువులన్ ......

మహదర్థకము—మనుశబ్దము.

ప ... బ

మనువుచేతన్ ... ... మనువులచేతన్ ... } తృ
మనువుచేన్ ... ... మనువులచేన్ ...
మనువుతోడన్ ... ... మనువులతోడన్ ...
మనువుతోన్ ... ... మనువులతోన్ ......

మనువుకొఱకున్ ... మనువులకొఱకున్ ... } చ
మవుసుకయి ... ... మనువులకయి ...

మనువువలనన్ ... ... మనువులవలనన్ ... } పం
మనువుకంటెన్ ... ... మనువులకంటెన్ ...

మనువునకున్ ... ... మనువులకున్ ... } ష
మనువుయొక్క ... ... మనువులయొక్క ...
... ... మనువులలోపలన్

మనువుయందున్ ... ... మనువులయందున్ } స
మనువందున్ ... ... మనువులందున్ ......

ఓమనువ ... ... } ...... { ఓమనువులార ... } సం
ఓమనువా ... ఓమనువులారా ...
ఓమనూ ... ఓమనువులు ...

అమహదర్థకంబులగు నుకారాంతంబులెల్లనిత్తెఱంగునన యూహ్యంబులు.

తర్వాదులకువుగాగమంబు వైకల్పికంబు.

తరువు ... ... { తరువులు ... ...
తరులు ... ...

ఇత్యాదులెఱుంగునది.

ఏ	బ	
వనిత	వనితలు	ప్ర
వనితన్	వనితలన్	ద్వి
వనితచేతన్	వనితలచేతన్ ...	తృ
వనితచేన్	వనితలచేన్ ...	తృ
వనితతోడన్ ...	వనితలతోడన్ ...	తృ
వనితతోన్	వనితలతోన్ ...	తృ
వనితకొఱకున్ ...	వనితలకొఱకున్ ...	చ
వనితకయి	వనితలకయి ...	చ
వనితవలనన్	వనితలవలనన్ ...	పం
వనితకంటెన్ ...	వనితలకంటెన్ ...	పం
వనితకున్	వనితలకున్ ...	ష
వనితయొక్క ...	వనితలయొక్క ...	ష
... ...	వనితలలోపలన్ ..	ష
వనితయందున్	వనితలయందున్ ... / వనితలందున్ ...	స
ఓవనిత ... ... / ఓవనితా ...	ఓవనితలార ... / ఓవనితలారా ... / ఓవనితలు ...	సం

లత-విద్య-ఇత్యాద్యమహదర్థకంబులును పిత-మాత-మొదలగు డాబంతంబులును-గోడ-మేడ-అయ్యా-అక్క-ఇత్యాది స్త్రీసమంబులును నిట్లే యగున నూహ్యంబులు.

ఏ	బ	
వనము	వనములు... ...	ప్ర
వనమ్ము	వనమ్ములు ...	
వనంబు	వనంబులు ...	
వనమున్	వనములన్ ...	ద్వి
వనమ్మున్ ...	వనమ్ములన్ ...	
వనంబున్ ...	వనంబులన్ ...	
వనముచేతన్ ...	వనములచేతన్ ...	తృ
వనమ్ముచేతన్ ...	వనమ్ములచేతన్ ...	
వనంబుచేతన్ ...	వనంబులచేతన్ ...	
వనముచేన్ ...	వనములచేన్ ...	
వనమ్ముచేన్ ...	వనమ్ములచేన్ ...	
వనంబుచేన్ ...	వనంబులచేన్ ...	
వనముతోడన్ ...	వనములతోడన్ ...	
వనమ్ముతోడన్ ...	వనమ్ములతోడన్ ...	
వనంబుతోడన్ ...	వనంబులతోడన్ ...	
వనముతోన్ ...	వనములతోన్ ...	
వనమ్ముతోన్ ...	వనమ్ములతోన్ ...	
వనంబుతోన్ ...	వనంబులతోన్ ...	

ఏ	బ	
వనముకొఱకున్ ...	వనములకొఱకున్ ...	
వనమ్ముకొఱకున్ ...	వనమ్ములకొఱకున్	
వనంబుకొఱకున్ ...	వనంబులకొఱకున్	
వనముకయి ...	వనములకయి ...	చ
వనమ్ముకయి	వనమ్ములకయి ...	
వనంబుకయి ...	వనంబులకయి ...	
వనమువలనన్ ...	వనములవలనన్ ...	
వనమ్మువలనన్ ...	వనమ్ములవలనన్ ...	
వనంబువలనన్ ...	వనంబులవలనన్ ...	
వనముకంటెన్ ...	వనములకంటెన్ ...	పం
వనమ్ముకంటెన్ ...	వనమ్ములకంటెన్ ...	
వనంబుకంటెన్ ...	వనంబులకంటెన్ ...	
వనమునకున్	వనములకున్ ...	
వనమ్మునకున్	వనమ్ములకున్ ...	
వనంబునకున్	వనంబులకున్ ...	
వనముయొక్క ...	వనములయొక్క ...	
వనమ్ముయొక్క	వనమ్ములయొక్క ...	ష
వనంబుయొక్క ...	వనంబులయొక్క ...	
... ...	వనములలోపలన్ ...	
... ...	వనమ్ములలోపలన్ ..	
... ...	వనంబులలోపలన్ ..	

ఏ		బ	
వనమునందున్ వనమందున్ వనమ్మునందున్ వనమ్మందున్ వనంబునందున్ వనంబందున్ వనమునన్ వనమ్మునన్ వనంబునన్	...	వనములయందున్ వనములందున్ వనమ్ములయందున్ వనమ్ములందున్ వనంబులయందున్ వనంబులందున్	స.

ఓవనమ	... ...	ఓవనములార ...	సం.
ఓవనమా	... ...	ఓవనములారా ...	
ఓవనమ్మ	...	ఓవనమ్ములార...	
ఓవనమ్మా	... ...	ఓవనమ్ములారా	
ఓవనంబ	...	ఓవనంబులార ...	
ఓవనంబా	...	ఓవనంబులారా	
...	...	ఓవనములు ...	
...	...	ఓవనమ్ములు ...	
...	...	ఓవనంబులు ...	

తలుచుగా మువర్ణాంతశబ్దంబులకెల్ల నిత్తెఱంగున రూపనిష్పత్తియూహ్యంబు.

త్రాడుశబ్దము:

అవ: హదర్థకమాపవిభక్తికాంతము:

ఏ		బ	
త్రాడు	త్రాడులు ... త్రాళ్లు ... ... త్రాళులు ...		ప్ర
త్రాటిన్	త్రాడులన్ ... త్రాళ్లన్ ... ... త్రాళులన్ ...		ద్వి
త్రాటన్ ... త్రాటిచేతన్ ..	త్రాడులచేతన్ ... త్రాళ్లచేతన్ ... త్రాళులచేతన్ ...		తృ
త్రాటిచేన్	త్రాడులచేన్ త్రాళ్లచేన్ ... త్రాళులచేన్		
త్రాటితోడన్ ...	త్రాడులతోడన్ ... త్రాళ్లతోడన్ ... త్రాళులతోడన్ ...		
త్రాటితోన్ ...	త్రాడులతోన్ ... త్రాళ్లతోన్ ...		

ఏ	బ	
త్రాటికొఱకు౯......	త్రాడులకొఱకు౯... త్రాళ్లకొఱకు౯... త్రాళులకొఱకు౯	చ
త్రాటికయి	త్రాడులకయి ... త్రాళ్లకయి...... త్రాళులకయి ...	
త్రాటివలన౯	త్రాడులవలన౯... త్రాళ్లవలన౯ ... త్రాళులవలన౯ ...	పం
త్రాటికంటె౯......	త్రాడులకంటె౯... త్రాళ్లకంటె౯ ... త్రాళులకంటె౯...	
త్రాటికి౯......... ...	త్రాడులకు౯ ... త్రాళ్లకు౯... ... త్రాళులకు౯......	
త్రాటియొక్క	త్రాడులయొక్క... త్రాళ్లయొక్క... త్రాళులయొక్క...	ష
	త్రాడులలోపల౯ త్రాళ్లలోపల౯... త్రాళులలోపల౯	

త్రాడుశబ్దము — కన్నుశబ్దము.

	ఏ		బ	
	త్రాటన్ ...... త్రాటియందున్	...	త్రాడులయందున్ త్రాడులందున్ ... త్రాళ్లయందున్ ... త్రాళ్లందున్ ... త్రాళులయందున్ త్రాళులందున్ ...	స
	ఓ త్రాడ ...... ఓ త్రాడా	...	ఓ త్రాడులార ... ఓ త్రాడులారా ... ఓ త్రాళ్లార ... ... ఓ త్రాళ్లారా ...... ఓ త్రాళులార ... ఓ త్రాళులారా ... ఓ త్రాడులు ...... ఓ త్రాళ్లు ... ... ఓ త్రాళులు	సం

అమహత్పర్తకము కన్నుశబ్దమావవిభక్తికాంతము.

	ఏ		బ	
	కన్ను		కన్నులు	ప్ర

ఏ	బ	
ంటఁ ...	... ...	తృ
ంటిచేతఁ	కన్నులచేతఁ ...	తృ
ంటిచేఁ	కన్నులచేఁ......	తృ
ంటితోడఁ	కన్నులతోడఁ ...	తృ
ంటితోఁ	కన్నులతోఁ......	తృ
ంటికొఱకుఁ	కన్నులకొఱకుఁ...	చ
ంటికయి	కన్నులకయి......	చ
ంటివలనఁ	కన్నులవలనఁ	పం
ంటికంటెఁ	కన్నులకంటెఁ......	పం
ంటికిఁ	కన్నులకుఁ	ష
ంటియొక్క	కన్నులయొక్క......	ష
... ...	కన్నులలోపలఁ...	ష
కంటఁ	కన్నులయందుఁ...	స
కంటియందుఁ........	కన్నులందుఁ......	స
ఓకన్న......	ఓకన్నులార	సం
ఓకన్నా........	ఓకన్నులారా	సం
	ఓకన్నులు	సం

మిన్ను - విన్ను - మన్ను - ఇత్యాదులిట్లూహ్యంబులు.

అమహదర్థకమౌపవిభక్తికాంతము.

	ఏ	బ	
	విల్లు	విల్లులు ... ... విండులు ... ... విండ్లు	ప్ర
	వింటిన్	విల్లులన్ ... ... విండులన్ ...... విండ్లన్	ద్వి
	వింటన్ ... ... వింటిచేతన్ ...	విల్లులచేతన్ ... ... విండులచేతన్ ... విండ్లచేతన్	తృ
	వింటిచేన్	విల్లులచేన్ .... విండులచేన్ ...... విండ్లచేన్	
	వింటితోడన్	విల్లులతోడన్ ..... విండులతోడన్ ... విండ్లతోడన్	
	వింటితోన్	విల్లులతోన్ .... విండులతోన్	

ఏ	బ	
ంటికొఱకున్ ……	విల్లులకొఱకున్ … విండులకొఱకున్ … విండ్లకొఱకున్ ……	చ
ంటికయి … …	విల్లులకయి … విండులకయి …… విండ్లకయి … ..	
ంటివలనన్ … …	విల్లులవలనన్ …… విండులవలనన్ …… విండ్లవలనన్ ……	పం
ంటికంటెన్ …………	విల్లులకంటెన్ …… విండులకంటెన్ … విండ్లకంటెన్ ……	
ంటికిన్ ……………	విల్లులకున్ ……… విండులకున్ …… విండ్లకున్ ………	ష
వింటియొక్క …………	విల్లులయొక్క …… విండులయొక్క … విండ్లయొక్క ……	
………………………	విల్లులలోపలన్ …… విండులలోపలన్ … విండ్లలోపలన్ …	

విల్లుశబ్దము.—జవరాలుశబ్దము.

వింటియందుఁ .. వింటఁ	విల్లులయందుఁ ... విల్లులందుఁ ...... విండులయందుఁ ... విండులందుఁ ...... విండ్లయందుఁ ... విండ్లందుఁ	స
ఓవిల్లి .... ఓవిల్లీ	ఓవిల్లులార .... ఓవిల్లులారా ...... ఓవిండులార .. ... ఓవిండులారా ...... ఓవిండ్లార .... ఓవిండ్లారా ... ... ఓవిల్లులు ... ... ఓవిండులు .... ఓవిండ్లు	సం

వల్లి - ముల్లి - ఇత్యాదులిట్లూహ్యంబులు.

మహత్వార్థకము.— జవరాలుశబ్దము.

ఏ	బ	
జవరాలు...	జవరాండ్రు	ప్ర
జవరాలిఁ	జవరాండ్రఁ	ద్వి
జవరాలిచేతఁ	జవరాండ్రచేతఁ ...	
జవరాలిచేఁ	జవరాండ్రచేఁ	
జవరాలితోఁ	జవరాండ్రతోఁ	తృ

జవరాలికొఱకున్ ... జవరాండ్రకొఱకున్ } చ
జవరాలికయి ... జవరాండ్రకయి ... }

జవరాలివలనన్ ... జవరాండ్రవలనన్ } పం
జవరాలికంటెన్ ... జవరాండ్రకంటెన్ }

జవరాలికిన్ ... జవరాండ్రకున్ ... } ష
జవరాలియొక్క ... జవరాండ్రయొక్క }
" " జవరాండ్రలోపలన్ }

జవరాలియందున్ ... { జవరాండ్రయందున్ / జవరాండ్రందున్ } స

ఓజవరాల... / ఓజవరాలా... } ... { ఓజవరాండ్రార / ఓజవరాండ్రారా / ఓజవరాండ్రు } సం

ఇట్లు-ఇల్లాలు-ముద్దరాలు- కొమరాలు-ఇత్యాదులు

మహాదర్థకము.—తచ్ఛబ్దార్థకము.

వాఁడు ... ... { వారు ... / వారలు ... ... / వాండ్రు ... } ప్ర

వానిన్ ... ... { వారిన్ ... ... / వారలన్ ... / వాండ్రన్ ... } ద్వి

వానిచేతన్ ... ... { వారిచేతన్ ... / వారలచేతన్ ... / వాండ్రచేతన్ ... } తృ

శేషమూహ్యంబు

మహదర్థకము.—ఏతదర్థకము.

ఏ ... బ

ఏ		బ		
వీఁడు		వీరు	...	...
		వీరలు	...	...
		వీం(డ్రు)	...	...

సర్వము పూర్వశబ్దంబట్లు.

మహదర్థకము- యత్కిమర్థకము.

ఏవాఁడు ...	ఏవారు ...	(డ్రు)
ఎవ్వాఁడు ...	ఏవారలు	
ఎవ్వఁడు	ఏవాం(డ్రు) ...	
ఏవఁడు	ఎవ్వారు	
ఏఁడు	ఎవ్వారలు ...	
	ఎవ్వాం(డ్రు) ...	
	ఎవ్వరు ...	
	ఎవ్వం(డ్రు) ...	
	ఎవరు	
	ఎవం(డ్రు) ...	
	ఏరు	

శేషంబూహ్యంబు, ఏనినిత్యాదిరూపంబులు ప్రాగ్వ్యత్తంబులు

అమహదర్థకము.—తచ్ఛబ్దార్థకము.

అది	...	...	అవి
అద్ది	...	...	అవ్వి
ఆయది	...	...	ఆయవి
అయ్యది	...	...	అయ్యవి

డానిఁ ఆదానిఁ అద్దానిఁ	... ...	వానిఁ

శేషంబుసుగమంబు.

అమహదర్థకము—ఏతదర్థకము.

ఇది	... ...	ఇవి
ఇద్ది	... ...	ఇవ్వి
ఈయది	... ...	ఈయవి
ఇయ్యది	... ...	ఇయ్యవి
దీనిఁ ఈదానిఁ ఇద్దానిఁ	... ...	వీనిఁ

శేషంబూహ్యంబు,

అమహదర్థకము- యత్కిమర్థకము,

ఏది	... ...	ఏవి
ఎది.	... ...	ఎవి
ఎద్ది	... ...	ఎవ్వి
ఏయది	... ...	ఏయవి
ఎయ్యది	... ...	ఎయ్యవి
దేనిఁ	... ...	ఏనిఁ
ఏదానిఁ	... ...	ఏవానిఁ
ఎద్దానిఁ	... ...	ఎవ్వానిఁ

ఇత్యాదికంబూహ్యంబు.

మహతీవాచ్యంబగునపుడు బహువచనంబు

మహదర్థంబట్లగు, పూజ్యతయందుత దేతద్య
త్రిఁమర్థంబులం దోలి నేకత్వంబునందు

అతఁడు ఇతఁడు ఎతఁడు
ఆతఁడు ఈతఁడు ఏతఁడు

ఇత్యాదిరూపంబులూహ్యంబులు.

మహత్యర్థంబునందు.

ఆపె ఈపె ఏపే
ఆమె ఈమె ఏమె
ఆకె ఈకె ఏకే

ఇత్యాదులూహ్యంబులు.

యుష్మచ్ఛబ్దార్థకము.

నీవు ... ఈవు ... } ..... { మీరు ... మీరలు ... ఈరు ... ... ఈరలు... ... } ప్ర

నిన్నుఁ ... ... మిమ్ముఁ... ...
నినుఁ ... ... మిముఁ ... } ద్వి
నీచేతఁ ... ... మీచేతఁ ... ... తృ
నీకుఁ ... ... మీకుఁ ... ... చ

శేషంబూహ్యంబు.

అస్మచ్ఛబ్దార్థకము.

నేను ఏను } .... { మేము ... ... నేము ... ... ఏము ... ... } ప్ర

నన్నుఁ	... ...	మమ్ముఁ	...	} ద్వి
ననుఁ	... ...	మముఁ	...	
నాచేతఁ	...	మాచేతఁ	...	తృ

శేషంబూహ్యంబు.

ఆత్మన్యర్థకము.

తాను	...	{ తాము	... ...	} ప్ర
		తమరు	... ...	
		తారు	... ...	

తన్నుఁ	... ...	తమ్ముఁ	...	} ద్వి
తనుఁ	... ...	తముఁ	...	
తనచేతఁ	...	తమచేతఁ	...	తృ

శేషంబూహ్యంబు,

ఉభయార్థము నిత్యబహువచనాంతము-మనము-మనలఁ- మనచేతఁ - ఇత్యాదికమూహ్యంబు యుష్మదాదులకు సర్వార్థంబులరూపంబు తుల్యంబు.

మహదర్థకములు.

నిత్యబహువచనాంతములు.

సర్వార్థకము.	ఇయదర్థకము	కియదర్థకము
అందఱు / అందోఱు	ఇందఱు	ఎందఱు
అందఱఁ / అందోఱఁ	ఇందఱఁ	ఎందఱఁ

అమహదర్థకము.

అన్ని	ఇన్ని	కొన్ని

అన్నిటికి ఇన్నిటికి కొన్నిటికి - ఇత్యాదులు.

అంతట స్వరపూర్వకంబగు లువర్ణంబు నత్వంబువిక ల్పంబునలోపించు॥ ఉదాహరణము॥ రాముల్, వనముల్

ఓశబ్దంబు లేకయును సంబోధనాంతంబువ్యహరింప నగు-ఉదాహరణము-రామ-రామా-రాముఁడ-రాముఁడా ఇట్లంతటనూహ్యంబు ॥ పురుషామంత్రణంబునందో యియనియు నీచపురుషసంబోధనంబునం దోరియనియు నీచస్త్రీసంబోధనంబునందోసియనియు వ్యవహరింపఁబడు॥ఓసిదుష్టురాల- ఓరిదుష్టాత్మ॥ఓరి యోసి యనునవి మైత్రియందుంగలవర్థవిశేషంబున దీర్ఘాంతంబులుంగల వు... ఇట్లు బాలబుద్ధివైశద్యంబుకొఱకుఁగొండొకసుబంతంబులు ప్రదర్శింపంబడియె నింకఁ గ్రియాపదంబులు వక్కాణించెద.

వండుధాతువు-సకర్మకము-కర్త్రర్థకము.

వర్తమానార్థకము.

	ఏ	బ
ప్ర	వండుచున్నాఁడు	వండుచున్నారు
	వండుచున్నది	వండుచున్నవి
మ	వండుచున్నావు	వండుచున్నారు
ఉ	వండుచున్నాను	వండుచున్నాము

భూతార్థకము.

	ఏ	బ
ప్ర	వండెను	వండిరి

వండుధాతువు - కర్త్రర్థకము.

మ... { వండితివి / వండితి } ..... వండితిరి... ... ...

ఉ.. వండితిని... ..వండితిమి... ... ...

భవిష్యదర్థకము,

	ప	బ
ప్ర	వండఁగలఁడు / వండఁగలదు	వండఁగలరు / వండఁగలవు
మ	వండఁగలవు	వండఁగలరు
ఉ	వండఁగలను	వండగలము

తద్ధర్మార్థకము.

	ప	బ
ప్ర	వండును	వండుదురు
మ	వండుదువు / వండుదు	వండుదురు
ఉ	వండుదును	వండుదుము

తద్ధర్మార్థకము రూపాంతరము.

	ఎ	బ
ప్ర	వండెడును / వండెడిని	వండెదరు
మ	వండెదవు / వండెదు	వండెదరు
ఉ	వండెదను	వండెదము

ఇది భావ్యర్థకమని కొందఱందురు.

కర్త్రర్థకము

ప్రార్థనాద్యర్థకము.

	ఏ		బ
మ	వండుము	...	వండుఁడు

ఉభయకర్తృకప్రార్థనాద్యర్థకము.

	*		బ
ఉ	*		వండుదము

వ్యతిరేకార్థకము.

	ఏ		బ	
ప్ర	వండఁడు	...	వండరు	
	వండదు	...	వండవు	
మ	వండవు	...	వండరు	...
ఉ	వండన్	...	వండము	...

వ్యతిరేకప్రార్థనాద్యర్థకము.

మ	వండకుము	...	వండకుఁడు	...

*	భావార్థకము	వండుట	...	*
*	వ్యతిరేకభావార్థకము	వండమి	...	*
*	క్త్వార్థకము ...	వండి	...	॥అ॥
*	వ్యతిరేకక్త్వార్థకము ...	వండక	...	॥అ॥
*	తుమున్నాద్యర్థకము ...	వండన్	...	॥అ॥
*	శత్రర్థకము ...	వండుచున్	...	॥అ॥
*	ఆనంతర్యార్థకము ...	వండుఁడున్		॥అ॥
*	చేదాద్యర్థకము ...	వండినన్	...	॥అ॥

* వర్తమానార్థకవిశేషణము వండుచున్న ... *

* భూతార్థకవిశేషణము వండిన ... *

* భవిష్యదర్థకవిశేషణము వండఁగల ... *

తద్ధర్మార్థకవిశేషణములు.	వండు	...	*
	వండెడు	...	*
	వండెడి	...	*

వ్యతిరేకార్థకవిశేషణము వండని ... *

ఇవివిశేష్యంబులతోడనిత్యంబుగాసమసించు-వీనికి ట్టిగాగమంబువికల్పంబుగానగు॥ఉదాహరణము॥ వండుచున్నట్టిమనుజుఁడు వండుచున్నమనుజుఁ డిత్యాదులూహ్యంబులు. *

ఈధాతువునకు భావార్థంబునవంటయనియుంగర్మార్థంబునవంటకమనియు విశేషరూపంబులుగలవు.

కర్మార్థకము.

వర్తమానార్థకము.

	ఏ	బ
ప్ర	వండఁబడుచున్నాఁడు	వండఁబడుచున్నారు
	వండఁబడుచున్నది	వండఁబడుచున్నవి
మ	వండఁబడుచున్నావు	వండఁబడుచున్నారు
ఉ	వండఁబడుచున్నాను	వండఁబడుచున్నాము

భూతార్థకము.

	ఏ	బ
ప్ర	వండఁబడియెను	వండఁబడిరి ...
	వండఁబడెను	

	ప		బ
మ	వండఁబడితివి ... వండఁబడితి ...		వండఁబడితిరి
ఉ	వండఁబడితిన్ ...		వండఁబడితిమి ...

భవిష్యదర్థకము.

	ప	బ
ప్ర	వండఁబడఁగలఁడు వండఁబడఁగలదు	వండఁబడఁగలరు వండఁబడఁగలవు
మ	వండఁబడఁగలవు	వండఁబడఁగలరు ...
ఉ	వండఁబడఁగలన్	వండఁబడఁగలము ...

తద్ధర్మార్థకము.

	ప	బ
ప్ర	వండఁబడున్ ...	వండఁబడుదురు
మ	వండఁబడుదువు వండఁబడుదు	వండఁబడుదురు ...
ఉ	వండఁబడుదున్ ...	వండఁబడుదుము ...

తద్ధర్మార్థకము.
రూపాంతరము.

	ప	బ
ప్ర	వండఁబడియెడున్ వండఁబడియెడిన్	వండఁబడియెదరు
మ	వండఁబడియెదవు వండఁబడియెదు	వండఁబడియెదరు ...
ఉ	వండఁబడియెదన్	వండఁబడియెదము

కర్మార్థకము.

ప్రార్థనాద్యర్థకము.

	ఏ		బ	
మ	వండఁబడుము	...	వండఁబడుఁడు	...

ఉభయకర్మక ప్రార్థనాద్యర్థకము.

ఉ	*	వండఁబడుదము	

వ్యతిరేకార్థకము.

	ఏ		బ	
ప్ర	వండఁబడఁడు	...	వండఁబడరు	
ప్ర	వండఁబడదు	...	వండఁబడవు	
మ	వండఁబడవు	...	వండఁబడరు	...
ఉ	వండఁబడను	...	వండఁబడము	...

వ్యతిరేక ప్రార్థనాద్యర్థకము.

మ	వండఁబడకుము	...	వండబడకుఁడు	...

భావార్థకము	...	వండఁబడుట	... *
వ్యతిరేకభావార్థకము		వండఁబడమి	...
క్త్వార్థకము	...	వండఁబడి	... ॥అ॥
వ్యతిరేకక్త్వార్థకము		వండఁబడక	... ॥అ॥
తుమున్నాద్యర్థకము		వండఁబడన్ ...	॥అ॥
శత్రర్థకము	...	వండఁబడుచున్	॥అ॥
అనంతర్యార్థకము	...	వండఁబడుఁడున్	॥అ॥
చేదాద్యర్థకము	...	వండఁబడినన్	॥అ॥
వర్తమానార్థకవిశేషణము		వండఁబడుచున్న	

	ఏ		బ
*	భూతార్థకవిశేషణములు	{	వండఁబడిన ...
			వండఁబడ్డ ...
*	భవిష్యదర్థకవిశేషణము		వండఁబడఁగల
*	తద్ధర్మార్థకవిశేషణములు	{	వండఁబడు ...
			వండఁబడియెడు ...
			వండఁబడియెడి ...
*	వ్యతిరేకార్థకవిశేషణము		వండఁబడని ...

దీనికింబూర్వోక్తప్రకారంబుగా సమాసంబునట్టా
గమంబును నెఱుంగునది.

ణ్యంతకర్త్రర్థకము.

వర్తమానార్థకము.

	ఏ	బ
ప్ర	వండింపుచున్నాఁడు	వండింపుచున్నారు
	వండింపుచున్నది	వండింపుచున్నవి
మ	వండింపుచున్నావు	వండింపుచున్నారు
ఉ	వండింపుచున్నాను	వండింపుచున్నాము

ఇచటవర్తమానంబున నించుగాగమచువర్ణంబునకుం బకారాదేశంబు శబ్దశాస్త్రవ్యాఖ్యాతలయభిప్రాయంబునను సరించి వ్రాయంబడెఁగాని ప్రయోగంబులయందుమృగ్యంబు. *

భూతార్థకము,

ప్ర	వండించెను ...	వండించిరి ...

	ఏ	బ
మ ...	వండించితివి / వండించితి	వండించితిరి ... ...
ఉ ...	వండించితిని	వండించితిమి .....

భవిష్యదర్థకము.

	ఏ	బ
ప్ర ...	వండింపఁగలఁడు ...	వండింపఁగలరు ...
	వండింపఁగలదు	వండింపఁగలవు ...
మ ...	వండింపఁగలవు ...	వండింపఁగలరు ......
ఉ ...	వండింపఁగలను ...	వండింపఁగలము... ...

తద్ధర్మార్థకము.

	ఏ	బ
ప్ర ...	వండించును	వండింతురు ...... / వండింపుదురు ...
మ ...	వండింతువు......... / వండింతు... ... ... / వండింపుదువు ... / వండింపుదు........	వండింతురు .. .. / వండింపుదురు......
ఉ ...	వండింతును..........	వండింతుము ......
	వండింపుదును	వండింపుదుము ...

ణ్యంతకర్త్రర్థకము.

తద్ధర్మార్థకము.

రూపాంతరము.

ఏ ... బ

ప్ర... { వండించెడున్... / వండించెడిన్ ... } ......వండించెదరు......

మ ... { వండించెదవు ... / వండించెదు ... } ..... వండించెదరు......

ఉ ...... వండించెదన్ ... ...వండించెదము ...

ప్రార్థనాద్యర్థకము.

ఏ ... బ

మ ...... వండింపుము........ వండింపుఁడు ....

ఉభయకర్తృకప్రార్థనాద్యర్థకము.

ఉ ... ... { వండింతము .... / వండింపుదము ... ... }

వ్యతిరేకార్థకము.

ఏ ... బ.

ప్ర... { వండింపఁడు .... వండింపరు...... / వండింపదు .... వండింపవు ... ... }

మ...... వండింపవు ... ... వండింపరు......

ఉ ...... వండింపన్ ... ... వండింపము ...

వ్యతిరేకప్రార్థనాద్యర్థకము

ఏ ... బ

మ ... వండింపకుము ... ... వండింపకుఁడు ...

* భావార్థకము ... ... వండించుట... *
* వ్యతిరేకభావార్థకము ... వండింపమి... *
* క్త్వార్థకము ... ... వండించి... ||అ||
* వ్యతిరేకక్త్వార్థకము ... వండింపక ||అ||
* తుమున్నాద్యర్థకము ... వండింపన్ ||అ||
* శత్రర్థకము ... ... వండించుచున్ ||అ||
* ఆనంతర్యార్థకము ... వండించుడున్ ||అ||
* చేదాద్యర్థకము ... ... వండించినన్ ||అ||
* వర్తమానార్థకవిశేషణము... వండించుచున్న...
* భూతార్థకవిశేషణము...... వండించిన .....
* భవిష్యదర్థకవిశేషణము ... వండింపఁగల ...
* తద్ధర్మార్థకవిశేషణములు... { వండించు ... ... / వండించెడు... ... / వండించెడి......
* వ్యతిరేకార్థకవిశేషణము ... వండింపని ......

సమాసార్థికాగమంబులుపూర్వప్రకారంబుగాఁదె లియునది.

ణ్యంతకర్మార్థకము.

వర్తమానార్థకము.

	ఏ	బ
ప్ర	వండింపఁబడుచున్నాఁడు	వండింపఁబడుచున్నారు
	వండింపఁబడుచున్నది...	వండింపఁబడుచున్నవి
మ...	వండింపఁబడుచున్నావు	వండింపఁబడుచున్నారు
ఉ...	వండింపఁబడుచున్నాను	వండింపఁబడుచున్నాము

భూతార్థకము.

ఏ ... బ

ప్ర ... { వండింపఁబడియెన్ / వండింపఁబడెన్ ... } ... వండింపఁబడిరి ...

మ ... { వండింపఁబడితివి ... / వండింపఁబడితి ...... } ... వండింపఁబడితిరి

ఉ ... వండింపఁబడితిన్ ... ... వండింపఁబడితిమి

భవిష్యదర్థకము.

ఏ ... బ

ప్ర ... { వండింపఁబడగలఁడు ... వండింపఁబడగలరు- / వండింపఁబడగలదు ... వండింపఁబడగలవు- }

మ ...... వండింపఁబడఁగలవు వండింపఁబడగలరు

ఉ ...... వండింపఁబడఁగలన్ వండింపఁబడగలము

తద్ధర్మార్థకము.

ఏ ... బ

ప్ర ... వండింపఁబడున్ ... వండింపఁబడుదురు

మ ... { వండింపఁబడుదువు / వండింపఁబడుదు } వండింపఁబడుదురు

ఉ ... ... వండింపఁబడుదున్ ... వండింపఁబడుదుము

తద్ధర్మార్థకము.

రూపాంతరము.

ఏ ... బ

ప్ర ... { వండింపఁబడియెడున్ / వండింపఁబడియెడిన్ } వండింపఁబడియెదరు

శ్యాంతకర్మార్థకము.

మ ... { వందింపఁబడియెదవు / వందింపఁబడియెదు- } వందింపఁబడియెదరు

ఉ ... వందింపఁబడియెదఁ ... వందింపఁబడియెదము

ప్రార్థనాద్యర్థకము.

	ఏ	బ
మ ...	వందింపఁబడుము ...	వందింపఁబడుఁడు ...

ఉభయకర్మకప్రార్థనాద్యర్థకము.

	*	బ
ఉ	*	వందింపఁబడుదము

వ్యతిరేకార్థకము.

	ఏ	బ
ప్ర ...	{ వందింపఁబడఁడు ... / వందింపఁబడదు ...	వందింపఁబడరు ... / వందింపఁబడవు ... }
మ ...	వందింపఁబడవు ...	వందింపఁబడరు ... ...
ఉ ...	వందింపఁబడఁ ...	వందింపఁబడము ... ...

వ్యతిరేకప్రార్థనాద్యర్థకము.

	ఏ	బ
మ ...	వందింపఁబడకుము ...	వందింపఁబడకుఁడు

---

* భావార్థకము ... ... వందింపఁబడుట ... *
* వ్యతిరేకభావార్థకము ...... వందింపఁబడమి .. *
* క్త్వార్థకము ... ... వందింపఁబడి ... ॥అ॥
* వ్యతిరేకక్త్వార్థకము ... వందింపఁబడక .. ॥అ॥

* తుమున్నాద్యర్థకము ... వండింపఁబడన్ ||అ||
* శత్రర్థకము ... ... వండింపఁబడుచున్ ||అ||
* ఆనంతర్యార్థకము ...... వండింపఁబడుడున్ ||అ||
* చేదాద్యర్థకము ... ... వండింపఁబడినన్ ||అ||
* వర్తమానార్థకవిశేషణము వండింపఁబడుచున్న
* భూతార్థకవిశేషణములు { వండింపఁబడిన ... / వండింపఁబడ్డ ..... }
* భవిష్యదర్థకవిశేషణము ... వండింపఁబడఁగల ...
* తద్ధర్మార్థకవిశేషణములు { వండింపఁబడు / వండింపఁబడివాఁడు / వండింపఁబడివాఁడి }
* వ్యతిరేకార్థకవిశేషణము వండింపఁబడని ......

సమాసంబట్టి గాగమంబును వొల్లిటియగ్లొఱుంగునది.

ఆత్మనేపదార్థకము.

క్రియాఫలంబు కర్తృగామి యగునపుడు కొను ధాతువు ధాతువునకనుప్రయుక్తంబగుం గొను ధాతువు పరంబగునపుడు ధాత్వంతోకారంబున కికారంబు వికల్పంబుగా నాదేశంబగునదియ యాత్మనేపదార్థకంబనంబడు.

వర్తమానార్థకము.

	ఏ	బ
ప్ర	వండికొనుచున్నాఁడు...	వండికొనుచున్నారు
	వండికొన్చున్నాఁడు...	వండికొన్చున్నారు
	వండికొంచున్నాఁడు...	వండికొంచున్నారు
	వండుకొనుచున్నాఁడు	వండుకొనుచున్నారు
	వండుకొన్చున్నాఁడు	వండుకొన్చున్నారు
	వండుకొంచున్నాఁడు -	వండుకొంచున్నారు
	వండికొనుచున్నది ...	వండికొనుచున్నవి
	వండికొన్చున్నది......	వండికొన్చున్నవి...
	వండికొంచున్నది......	వండికొంచున్నవి
	వండుకొనుచున్నది ...	వండుకొనుచున్నవి
	వండుకొన్చున్నది......	వండుకొన్చున్నవి
	వండుకొంచున్నది ...	వండుకొంచున్నవి
మ	వండికొనుచున్నావు ...	వండికొనుచున్నారు
	వండికొన్చున్నావు...	వండికొన్చున్నారు
	వండికొంచున్నావు ...	వండికొంచున్నారు
	వండుకొనుచున్నావు...	వండుకొనుచున్నారు
	వండుకొన్చున్నావు ...	వండుకొన్చున్నారు
	వండుకొంచున్నావు ...	వండుకొంచున్నారు

ఆత్మనేపదార్థకము.

వర్తమానార్థకము.

ఏ బ

ఉ
వండికొనుచున్నాను... వండికొనుచున్నాము
వండికొన్చున్నాను ... వండికొన్చున్నాము ...
వండికొంచున్నాను... వండికొంచున్నాము ...
వండుకొనుచున్నాను... వండుకొనుచున్నాము
వండుకొన్చున్నాను... వండుకొన్చున్నాము...
వండుకొంచున్నాను... వండుకొంచున్నాము...

భూతార్థకము.

ఏ బ

ప్ర
వండికొనియెఁ ...
వండికొనెఁ......
వండుకొనియెఁ...
వండుకొనెఁ ...
వండికొనిరి ... ...
వండుకొనిరి... ...

మ
వండికొంటివి......
వండికొంటి ......
వండుకొంటివి ...
వండుకొంటి......
వండికొంటిరి ......
వండుకొంటిరి......

ఉ
వండికొంటిఁ ... వండికొంటిమి ......
వండుకొంటిఁ ... వండుకొంటిమి......

భవిష్యదర్థకము.

	ఏ	బ
ప్ర	వండికొనఁగలఁడు ...	వండికొనఁగలరు ...
	వండుకొనఁగలఁడు ...	వండుకొనఁగలరు ...
	వండికొనఁగలదు ...	వండికొనఁగలవు ...
	వండుకొనఁగలదు ...	వండుకొనఁగలవు ...
మ	వండికొనఁగలవు	వండికొనఁగలరు ...
	వండుకొనఁగలవు ...	వండుకొనఁగలరు ...
ఉ	వండికొనఁగలను	వండికొనఁగలము ...
	వండుకొనఁగలను ...	వండుకొనఁగలము ...

ఆత్మనేపదార్థకము.

తద్ధర్మార్థకము.

	ఏ	బ
ప్ర	వండికొనును, వండుకొనును ...	వండికొనుదురు ...
		వండికొందురు ......
		వండికొండురు ......
		వండికొండ్రు ...
		వండికొంద్రు ......
		వండుకొనుదురు ...
		వండుకొందురు ...
		వండుకొండురు ...
		వండుకొండ్రు ...
		వండుకొంద్రు ......

తద్ధర్మార్థకము.

	ఏ	బ
మ	వండికొనుదువు......	
	వండికొనుదు	వండికొనుదురు ...
	వండికొందువు......	వండికొందురు ...
	వండికొందు	వండికొండురు ...
	వండికొండువు......	వండికొంద్రు ...
	వండికొండు	వండికొండ్రు ...
	వండుకొనుదువు ...	వండుకొనుదురు ...
	వండుకొనుదు	వండుకొందురు ...
	వండుకొందువు......	వండుకొండురు ...
	వండుకొందు	వండుకొంద్రు ...
	వండుకొండువు ...	వండుకొండ్రు ...
	వండుకొండు	

ఉ	వండికొనుదున్ ...	వండికొనుదుము ......
	వండికొందున్ ...	వండికొందుము ......
	వండికొండున్......	వండికొండుము ......
	వండుకొనుదున్ ...	వండుకొనుదుము ......
	వండుకొందున్......	వండుకొందుము ......
	వండుకొండున్ ...	వండుకొండుము ......

తద్ధర్మార్థకము.

రూపాంతరము.

	ఏ	బ
ప్ర	వండికొనియెడుఁ వండికొనియెడిఁ వండుకొనియెడుఁ వండుకొనియెడిఁ	వండికొనియెదరు ... వండుకొనియెదరు ...
మ	వండికొనియెదవు వండికొనియెదు ... వండుకొనియెదవు వండుకొనియెదు ...	వండికొనియెదరు..... వండుకొనియెదరు ...
ఉ	వండికొనియెదఁ ... వండుకొనియెదఁ ...	వండికొనియెదము..... వండుకొనియెదము ...

ప్రార్థనాద్యర్థకము.

ప్ర	వండికొనుము... ...	వండికొనుఁడు .. ...
	వండికొమ్ము	వండికొండు ... ...
	వండుకొనుము........	వండుకొనుఁడు ... ...
	వండుకొమ్ము	వండుకొండు .. ..

ఉభయకర్తృకప్రార్థనాద్యర్థకము.

ఉ	... ...	వండికొనుదము... .. వండికొందము ... వండికొండము ... వండుకొనుదము ... వండుకొందము ... వండుకొండము ...

వ్యతిరేకార్థకము.

	ఏ	బ
ప్ర	వండికొనఁడు	వండికొనరు ....
	వండికొనదు	వండికొనవు ....
	వండుకొనఁడు	వండుకొనరు ....
	వండుకొనదు ...	వండుకొనవు ... ...
మ	వండికొనవు	వండికొనరు ....
	వండుకొనవు	వండుకొనరు .. ..
ఉ	వండికొనను	వండికొనము .. ..
	వండుకొనను	వండుకొనము ....

వ్యతిరేకప్రార్థనాద్యర్థకము.

	ఏ	బ
మ	వండికొనకుము ...	వండికొనకుఁడు ...
	వండుకొనకుము ...	వండుకొనకుఁడు... ...

భావార్థకము ... ...
- వండికొనుట ....
- వండికొంట ... ...
- వండికోలు .. ...
- వండుకొనుట ...
- వండుకొంట ....
- వండుకోలు ... ...

వ్యతిరేకభావార్థకము ...	వండికొనమి వండుకొనమి	
క్త్వార్థకము.	వండికొని వండుకొని	అ
వ్యతిరేకక్త్వార్థకము. ...	వండికొనక వండుకొనక	అ
తుమున్నాద్యర్థకము ...	వండికొనఁ వండుకొనఁ	అ
శత్రర్థకము	వండికొనుచుఁ వండికొన్చుఁ వండికొంచుఁ వండుకొనుచుఁ వండుకొన్చుఁ వండుకొంచుఁ	ఈ
ఆనంతర్యార్థకము ...	వండికొనుడుఁ వండుకొనుడుఁ	ఆ
చేదాద్యర్థకము. ...	వండికొనినఁ వండికొన్నఁ వండుకొనినఁ వండుకొన్నఁ	ఆ

వర్తమానార్థకవిశేషణములు
- వండికొనుచున్న
- వండికొన్చున్న
- వండికొంచున్న
- వండుకొనుచున్న
- వండుకొన్చున్న
- వండుకొంచున్న

భూతార్థకవిశేషణములు
- వండికొనిన
- వండికొన్న
- వండుకొనిన
- వండుకొన్న

భవిష్యదర్థకవిశేషణములు
- వండికొనఁగల
- వండుకొనఁగల

తద్ధర్మార్థకవిశేషణములు
- వండికొనియెడు
- వండికొనియెడి
- వండికొను
- వండుకొనియెడు
- వండుకొనియెడి
- వండుకొను

వ్యతిరేకార్థకవిశేషణములు
- వండికొనని
- వండుకొనని

సమాసాదికంబు పూర్వంబట్లె యుండునది.

ణ్యంతకర్త్రర్థకము.

ఆత్మనేపదార్థకము.

వర్తమానార్థకము.

ఏ	బ
వండించికొనుచున్నాఁడు	వండించికొనుచున్నారు...
వండించికొన్చున్నాఁడు...	వండించికొన్చున్నారు ...
వండించికొంచున్నాఁడు	వండించికొంచున్నారు ...
వండించికొనుచున్నది	వండించికొనుచున్నవి ...
వండించికొన్చున్నది...	వండించికొన్చున్నవి ...
వండించికొంచున్నది...	వండించికొంచున్నవి ...
వండించుకొనుచున్నాఁడు	వండించుకొనుచున్నారు...

శేషంబెల్లఁ బూర్వంబట్లూహ్యంబు

కర్మార్థకము.

ఏ	బ
వండించికొనఁబడుచున్నాఁడు	వండించికొనఁబడుచున్నారు.
వండించుకొనఁబడుచున్నాఁడు	వండించుకొనఁబడుచున్నారు
వండించికొనఁబడుచున్నది	వండించికొనఁబడుచున్నవి
వండించుకొనఁబడుచున్నది	వండించుకొనఁబడుచున్నవి

శేషంబెల్లఁ బూర్వంబట్లూహ్యంబు.

ప్రార్థనాద్యర్థకము వర్ణంబునకు లోపంబొండెనగు॥ అచ్చుపరంబగునపుడు గలుగదు॥ ఉదాహరణము ॥ వండు నీవు॥ వండుము. నీవు

ప్రార్థనాద్యర్థకము డువర్ణంబులకంటె॥ అ॥ ఆ॥ ఇ॥ ఈ॥ వికల్పంబుగానను ప్రయోగింపంబడు.

ఏ　　　　　　　　　　బి

ఉదాహరణము.

వండుము ... ... వండుఁడు

వండుమూ ... ... వండుఁడూ

వండుమి ... ... వండుఁడి

వండుమీ ... ... వండుఁడీ

ఇక్లిక్లెడనూహ్యంబు

వ్యతిరేకార్థకమధ్యమపురుషంబునకు -ఎ-ఏ-ఒ-ఓ అయ్యా-అమ్మ-ఇత్యాదులుయథాయోగ్యంబుగాఁబ్రార్థనార్థంబుననుప్రయుక్తంబులగు.

ఉదాహరణము॥ వండవె॥వండరె॥వండవే॥వండరే॥వండవొ॥వండరొ॥వండవో॥ వండరో॥వండవయ్యా॥వండరయ్యా॥వండవమ్మ॥ఇత్యాదులూహ్యంబులు.

ఆశీరర్థంబునధాతువునకు తవర్ణంబువచ్చు ॥ కొట్టుతన్ తద్ధర్మార్థముకంటె॥ గాత॥గావుత॥గాక॥అనునవియాశీరర్థంబుననుప్రయుక్తంబులగు॥వండుగాతన్॥వండుమరుగాతన్॥వండుగావుతన్॥వండుమరుగావుతన్।

ఒకానొకచోటం గేవలతద్ధర్మార్థకంబును నాశీరర్థంబునం బ్రయోగింపఁబడు॥నాయఘంబులఁబోగొట్టునందసుతుఁడు ॥ ప్రార్థనాద్యర్థంబునం బ్రథమపురుషంబున ధాతువునకుడుప్రత్యయంబును ధాత్వంతోకారంబునకేత్వంబుననగు॥హరినాయఘములఁగొట్టెడుక॥ లక్ష్మీనారాయణులునాయఘములఁగొట్టెదుక.

అయ్యర్థంబునందయచ్చుపరంబగునపుడు ధాతువున
కు ఎడుమయనువర్ణకంబువచ్చు.

హరియఘంబులఁగొట్టెమ్మనివచించె,

ఇత్యాదులుసత్క-వివ్యవహారంబుల నెఱుంగునది.

ధాతువు సకర్మకంబని యకర్మకంబనియుద్వివిధంబు
కర్మసాపేక్షంబగునది సకర్మకంబనంబడు - కర్మనిరపే
క్షంబగునది యకర్మకంబనంబడు.

ఉదాహరణము.

సకర్మకము.

కర్త్రర్థకము.

రాజు- శత్రువులను- కొట్టుచున్నాఁడు.

అకర్మకము.

చంద్రుఁడు- ఉదయించెను.

ధాతువునకుఁగర్మార్థంబునఁబడు ధాతువనుప్రయు
క్తంబగుఅప్పుడుకర్తృవాచకంబుతృతీయాంతంబును క
ర్మవాచకంబుప్రథమాన్తంబునగు.

కర్మార్థకము.

రాజుచేత- శత్రువులు-కొట్టఁబడుచున్నారు.

ఆంధ్రభాషయందు-భావార్థలస్థానికప్రత్యయంబు
లేమింజేసియకర్మకంబునకుఁగర్త్రర్థప్రయోగంబొక్క
టియకానంబడియెడు

ణ్యర్థంబునంబ్రయోజకకర్తృవాచకంబుప్రథమా
న్తంబును ప్రయోజ్యకర్తృవాచకంబు తృతీయా వం

బును కర్మవాచకంబు ద్వితీయాన్తంబునుగా సకర్మకధాతువునకుఁ గర్త్రర్థంబునఁ బ్రయోగించునది.

ఉదాహరణము.

రాజు-భటులచేత - శత్రువులను-కొట్టించుచున్నాఁడు-

గతిబుద్ధ్యాద్యర్థయోగంబునం బ్రయోజ్యకర్తృవాచకంబు ద్వితీయాన్తంబయగు.

ఉదాహరణము.

దేవదత్తుఁడు-యజ్ఞదత్తుని-గ్రామమును - పొందింపుచున్నాఁడు.

ఇత్యాదులూహ్యంబులు.

ణ్యంతకర్త్రర్థంబున నకర్మకధాతువు ప్రయోగించునపుడు ప్రయోజ్యకర్తృవాచకంబు ద్వితీయాంతంబయగు.

బొమ్మలు-ఆడుచున్నవి.

సూత్రధారుఁడు-బొమ్మలనాడించుచున్నాఁడు

కర్మార్థకము.

సూత్రధారునిచే బొమ్మలాడింపఁబడియెను.

ఇత్యాదులూహ్యంబులు.

విభక్తిబోధిని పర్యాప్తంబయ్యె.